# తిరిగి జన్మించుటను గూర్చిన వేదాంతము

## Theology of Being Born Again

*కాబట్టి మీరు ఈ సంగతులను తెలుసుకొని మీరంగీకరించిన సత్యమందు స్థిర పరచబడియున్నను, వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను. మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు నాకు సూచించిన ప్రకారము నా గుడారమును త్వరగా విడిచి పెట్టవలసి వచ్చునని యెరిగి, నేను ఈ గుడారములో ఉన్నంత కాలము ఈ సంగతులను జ్ఞాపకము చేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను. నేను మృతి పొందిన తరువాత కూడా మీరు నిత్యము వీటిని జ్ఞాపకము చేసికొనునట్లు జాగ్రత్తచేతును.* *2 పేతురు 1:12-15*

"ఈ సంగతులను" పేతురు పత్రికల యొక్క గ్రహీతలు వివేకముగా మరియు ఆత్మీయముగా అర్థము చేసికొనుట వలన యేసు శిష్యులమైన మనము వాటిని అర్థము చేసికొనవలసిన అవసరం ఉన్నది. ఈ సత్యములయందు వారు నాటబడి యున్నారు. దీని అర్థము వారి అలవాట్లు వారి విశ్వాసము నుండి ప్రవహించినవి. పేతురు వేటిని గూర్చి వారికి జ్ఞాపకము చేశాడో ఆ వేదాంత ములు, నైతికతలు మరియు అభ్యాసముల యందు వారి వ్యక్తిగత విశ్వాసము ఉన్నది. ముందుగా చెప్పబడినట్లుగా, పత్రిక చదువుటకు ఒక ప్రాథమిక సూత్రము, "గ్రహీతలకు ఏమి తెలుసునో దానిని మనమెరుగవలసిన అవసరం ఉన్నది." ఎక్కువ వివరణ లేకుండానే పేతురు అనేక బోధలను తెలియజేసినాడు. గ్రహీతలకు వాటిని గూర్చి తెలుసని మనం నమ్మునట్లు ఇది మనలను నడిపిస్తుంది మరియు అతడు అనేక నైతిక సూచనలు ఉపయోగించిన వేదాంత బోధలను గూర్చిన సత్యమునందు వారు నాటబడియున్నారు.

ఈ బోధలయందు వారు విశ్వాసము కలిగి జీవించియున్నారు. "విశ్వాసము అనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవను టకు రుజువునై యున్నది," అందువలన పేతురు పరిచయం చేసిన వేదాంతములు వారి భౌతిక నివాసములకు ఆత్మీయ దేవుని రాజ్యమును జత చేసినవి (హెబ్రీ. 11:1). వారి భౌతిక ఉనికితో పాటు ఆత్మీయ పాలనను గూర్చిన అవగాహన వారి లోక దృక్ప థములను రూపించినవి. ప్రజల లోక దృక్పథము, వాడుకగా వారికి తారసిల్లు సంఘట నలను వారు దృష్టించు మరియు అంచనా వేయు విశాల దృక్పథమును బలముగా ప్రభావితం చేస్తుంది. వారు "స్థిరముగా స్థాపింపబడిన" వాస్తవము ఇదే.

"పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను, ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకముచేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను." 2 పేతురు 3:1-2 అన్నాడు కాబట్టి రెండు పత్రికలు పేతురు వారికి జ్ఞాపకము చేయుటకు వ్రాసాడని మనము గత పాఠముల నుండి తెలిసికొనియున్నాము. క్రైస్తవులను ఎదుర్కొనవలెనని ఎదురు చూస్తున్న దుష్ట ప్రజల సాతాను గుంపును గూర్చి రెండు పెద్ద సంభాషణల మధ్య ఈ ప్రకటన జొప్పించబడినది. "వారి (మీ) మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగల వారై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు వారికి (మీకు) తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి." 1 పేతురు 1:13 అని పేతురు వ్రాసినాడని మనము తలంచవచ్చును. ఈ ఊహకు సహకరిస్తున్న వాక్యముతో రెండవ పత్రికను అతడు ముగించినాడు. "ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొని యున్నారు గనుక మీరు నీతి విరోధుల తప్పుబోధ వలన తొలగింపబడి, మీకుకలిగిన స్థిర మనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి" 2 పేతురు 3:17.

ఈ పాఠములో మనము క్రొత్తజన్మ **యొక్కవేదాంత బోధను** ఆలోచన చేయుదము. గ్రహీతలకు బహుగా సమాచారము అందినదని పేతురు అనుకొని యుండవచ్చును; అయినప్పటికి, కొన్ని లోతైన బోధలు కొరకు అతడు ఖాళీని ఇచ్చియున్నాడు. (1పేతురు 1:3, 18-23; 3:18-23 చూడుము). వారికి ఇంతకు ముందే సంభవించిన దైవిక అనుభవమునందలి వారి విశ్వాసమును పరీక్షించు కొనుటకు వారిని రేపియున్నాడు. ఇది వారి విశ్వాసమును బలపరుస్తుంది. తిరిగి వారి వ్యక్తిగత శీలమును బలపరుస్తుంది. "తిరిగి జన్మించిన" బోధ వారినెలా బలపరిచినదో సరిగా అర్థము చేసికొనుట కొరకు వారు ఏమి ఎరిగియున్నారో దానిని మనము ఎరిగి యున్నామని రూఢీ పరుచుకొన వలెను. పేతురు పత్రిక వ్రాయుట కొరకైన తన గురిని నెరవేర్చుటకు వారి క్రొత్త జన్మను గూర్చి "సంపూర్ణ ఆలోచన" నుండి వారిని నడిపించు వారి బలము సహాయ పడును. తరువాత పాఠములలో గ్రహీతలకు తెలిసిన ఇతర బోధలు, నైతికతలు మరియు అభ్యాసములను ఆలోచన చేయుదము.

సాధ్యమైనంత అతి సాధారణ రూపములో మరియు కొద్దిపాటి వివరణతో ఈ బోధలు సమర్పించు ప్రయత్నము జరిగినది. మరో విధముగా దేవుని వాక్యమును వ్రాయు దైవావేశపూరితులైన రచయితలు మనతో మాట్లాడునట్లు మనము గట్టిగా ప్రయత్నిస్తాము. సంఘమును బలపరచునట్లు పేతురు వాటిని ఉపయోగించిన సందర్భములో ఆ బోధలు ఉన్నవి. గత పాఠములో మనము దైవత్వము యొక్క (కొలొస్స. 2:9) వేదాంతమును ఆలోచన చేసియుంటిమి. దైవత్వములో ప్రతి వ్యక్తి యొక్క పాత్ర గ్రహీతలకు బాగుగా తెలియును. వారి ఆత్మీయ సంపూర్ణతలో ఈ పతిక్రలు చదువుట కొరకు వారికున్న అదే అవగాహన మనకు అవసరమైయున్నది. క్రొత్త నిబంధనలో ఈ పత్రికలలో మరియు ఇతర పత్రికలలో మన ఆత్మల కొరకు జీవనియమములను దేవుడు పొందు పరచియున్నాడు. దేవుని పిల్లలుగా మన ఆత్మలు అభివృద్ధి చెందుటకు ఎలా రూపింపబడినవో ఆ సమాచారమును తెలుపుటకు ఆయన ఈ పద్ధతిని ఎన్నుకొనియున్నాడు.

## పాఠము

తండ్రియైన దేవుని, యేసుక్రీస్తు ప్రభువును మరియు పరిశుద్ధాత్మ యొక్క పరిశుద్ధపరచు కార్యమును గూర్చి చెప్పిన తరువాత పేతురు "మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన **జీవముతో** కూడిన నిరీక్షణ మనకు (వారికి) కలుగు నట్లు" ఏర్పరచబడిన వారి జ్ఞాపకశక్తిని గుర్తుచేస్తున్నాడు (1 పేతురు 1:3). ఈ బోధనందు క్రీస్తు పునరుత్థాన క్రియ జరిగించు భాగమున్నది. పేతురు ఉపయోగించిన మాటలు మనము అర్ధము చేసికొన్నామని దృఢపరచుకొని మన పఠనమును ప్రారంభించవలసిన అవసరం ఉంది. W.E. వైన్ నిర్వచనము ప్రకారము మూడవ వచనములో కనుగొన బడిన anagenna అను గ్రీకు మాట యొక్క అర్ధము, ana అనగా మరల లేక పై నుండి; gennao అనగా కనుట. అనగా **పై నుండి జన్మించుట లేక తిరిగి జన్మించుట.** పేతురు మొదటి పత్రిక యొక్క మొదటి అధ్యాయము నందు "వృద్ధుడు తిరిగి జన్మించు" విశాల దృక్పథములోనికి మరింత సహజ జ్ఞానమును జత చేయుచున్నాడు:

- సత్యమునకు విధేయత చూపుట ద్వారా క్రైస్తవులు పరిశుద్ధ పరచబడుచున్నారు.
- పరిపక్వత చెందిన వ్యక్తిని తిరిగి జన్మించునట్లు పునరుత్పత్తి చేయుటలో దేవుని వాక్యము "అక్షయ బీజము" యొక్క శక్తి కలిగియున్నది.
- నిర్దోషము, నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు, జగత్తు పునాదికి ముందే దేవుని ద్వారా నియమింపబడినాడు.

"యూదుల అధికారియైన నీకొదేమను పరిసయ్యుని" యేసు ఎదుర్కొనినప్పుడు, "క్రొత్తగా జన్మించుట" అను సంభాషణలో, యేసు "దేవుని రాజ్యములో ప్రవేశించుట" అను ఆలోచనను జత చేసినాడు (యోహాను 3:1-8 చూడుము). ఈ భాగములో గ్రీకు పదసముదాయము "gennao anothen." అది తిరిగి జన్మించుటగా తర్జుమా చేయబడినది. అక్షరార్ధముగా gennao - జన్మించు; anothen - పై నుండి; పైనుండి జన్మించుట. ప్రకృతి సంతతిలో జన్మించుట కాదు. ఇది దేవుని యొద్ద నుండి కలుగు జన్మ. దేవుని కుమారుడు మరియు దేవుని రాజ్యమును గూర్చి పూర్తిగా చర్చించుటకు ఇక్కడ మనం స్థలము కేటాయించుటలేదు; అయితే " పై నుండి జన్మించవలెనని" ఆసక్తి కలిగిన వారి కొరకు కొంత స్థాయిలో ఈ రెండు వేదాంతముల యొక్క అవగాహన అవసరము.

యేసు భూమిపై ఉండగా బోధించిన బోధల ద్వారా మానవులకు సంబంధించి దేవుని రాజ్యమును గూర్చి ఎలా ఆలోచించవలెనో మనం అవగాహన కలిగి ఉండవలెను. "నేనితర పట్టణములలోను దేవుని రాజ్య సువార్తను ప్రకటింపవలెను; ఇందు నిమిత్తమే నేను పంపబడితిని" లూకా 4:43 అని ఆయన చెప్పియున్నాడు. నీకొదేముతో ఆయన ప్రకటించిన దానికి సంబంధించి ఒక ముఖ్య ఆలోచన లూకా 17:20-21లో కనుగొనబడుతుంది. అది "దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నది." క్రీస్తు రక్తమునందు "దేవుని నూతన నిబంధనను" అంగీకరించుట యొక్కఫలితమిది (లూకా 22:14-20 చూడుము). నూతన నిబంధనకు దేవుని రాజ్యమును యేసు ఎలా కలిపినాడో గమనించండి.

"దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది" అను మాటను ఒక దేశములో మన సొంత జన్మ ద్వారా అర్ధము చేసికొనవచ్చును. మనము జన్మించిన దేశము యొక్క సమాజములోనికి మనము సాంఘీకరణ చెందుతాము. ఆ దేశము యొక్క ప్రజలు మరియు సంస్కృతితో మనము గుర్తింపబడతాము. మనమెవరము అనే దాని భాగమే గుర్తింపు. దేశ సంస్కృతి మనలో ఉంది. ఉదాహరణకు, భారత దేశములోని ప్రజలు "నేను భారతీయుడను" అని చెబుతారు. అదే విధముగా, దేవుని రాజ్యమును గూర్చి యేసు మనకు బయలు పరచిన జీవము క్రైస్తవులు ఇప్పుడు ఆలోచించు అనుభూతి చెందు మరియు ప్రవర్తించు విధమవుతుంది. ఈ విధమైన ఆలోచన, అనుభూతి, ప్రవర్తన మన హృదయములు, మనస్సులపై వ్రాయబడినది. దేవుని కుమారులుగా అది మన గుర్తింపు (రోమా 8:16). 2 పేతురు 1:5-9లో పరిశుద్ధపరచు క్రమములో ప్రధాన భాగముగా పేతురు దీనిని వివరించినాడు. ఈ విధముగా క్రైస్తవులు "లోక మందున్న భ్రష్టత్వమును.. తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగుదురు" 2 పేతురు 1:4. ఆ తరువాత అతడు, "మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. అలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు యొక్క నిత్య రాజ్య ములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును" 2 పేతురు 1:11 అని చెప్పినాడు. "నిత్య రాజ్యములో సమృద్ధియైన ప్రవేశము" అను ఆలోచన మరియు క్రైస్త వులు తిరిగి జన్మించిన సమయమందు అదే రాజ్యములోనికి మార్చబడి యుండుట, నూతన జన్మ యొక్క ప్రారంభ క్రమములోనే అర్థము చేసికొనవలసిన అవసరమున్నది (కొలొస్స. 1:12, 13).

మానవుల కొరకైన నూతన జన్మ అపొస్తలులు ఇవ్వజూపక ముందే యేసు ద్వారా ప్రకటించ బడినది (1 కొరింథీ. 15:3, 4; యోహాను 1:13; 3:3; మత్తయి 28:18-20). చివరి క్రమము ఆయన మరణ, సమాధి, పునరుత్థానముల ద్వారా సంభవిస్తుంది గనుక ఇది అవసరమైయున్నది (రోమా 6:3-11). కృప చేత దేవుడు యేసు ద్వారా ఈ బోధను అందించినాడు (ఎఫెసీ. 2:6-9). పాపుల విశ్వాసము, నాణ్యమైన విశ్వా సము విధేయతనందు బయలుపరచబడుతుంది, మారు మనస్సు పొందిన పాపులకు క్రీస్తు ద్వారా దేవుడు చేయునది క్రియాత్మకమవుతుంది (యాకోబు 2:18-20; 1 థెస్స. 1:8; 1 కొరింథీ. 8:6).

### 1. క్రైస్తవ నూతన జన్మనందలి మొదటి క్రమము (పని).

**విశ్వాసము:** విశ్వాసమనునది దేవుని వాక్యము వినుట మరియు నమ్ముట యొక్క ఫలితము,

ఇది తిరిగి జన్మించుటలో మొదటి పని (రోమా 10:17). కొన్ని ప్రత్యేక జీవిత పరిస్థితులలో మంచికి బదులు చెడును ఎన్నుకొన్నామన్న స్పృహ కలిగిన వయసులో మానసిక పరిపక్వత చెందిన ప్రజలు తిరిగి జన్మింపవలసిన అవసరం ఉన్నది (1 పేతురు 3:11). మానవజాతి మనస్సులలో మంచి చెడులను ఎరుగు సామర్థ్యము, "ఆదామునందున్న" ఫలితము (ఆది 3:22). వారి మనస్సుల యొక్క జ్ఞాపకశక్తి విభాగములో వారు ఏర్పాటు చేసికొనిన "మంచి జాబితా" ప్రకారము వారు ప్రవర్తింప ఎన్నుకొననప్పుడు ప్రజలు తమ్మును తాము నిందించుకొంటారు. కచ్చితమైన ఆలోచన చేయగల ఒక ప్రత్యేక స్థాయికి వారి మనస్సాక్షులు పరిపక్వత చెందినప్పుడు, వారు నమ్మే మంచి చెడులను ఆధారము చేసికొని వారిలో వారే తీర్పు చెప్పుకొంటారు (రోమా 2:15; యాకోబు 4:17). ఫలితము దోషారోపణగల మనస్సాక్షి కలిగి ఉండటము. వ్యక్తి యొక్క మనస్సాక్షిలోని దోషము వారి నిర్దోషత్వమును దొంగిలిస్తుంది; కాబట్టి, దోషము పాపులు మహిమ పొందుటకుగల "సజీవ నిరీక్షణను" దొంగిలిస్తుంది (1 పేతురు 1:3). తండ్రి/కుమారుల సంబంధములో తన మరియు మన మహిమ కొరకు దేవుడు మానవ జాతిని సృష్టించినాడు; తత్ఫలితముగా, ఆయన మానవులంద రిలో మహిమ కొర్కైన బలమైన అవసరతను సృష్టించినాడు. మహిమ కొర్కైన వారి సహజ అవసరత కొరకు సంతృప్తిని పొందుటకు ప్రజల వెదకులాటలో నిర్దోషత్వము చెప్పుకొనతగిన కారకము.

విశ్వాసము అను మాటను మనము సరిగా ఉపయోగించుట కొరకు మనము విశదపరచ వలసిన ప్రశ్న ఇది; "పాపి దేనియందు విశ్వాసము కలిగియుండవలెను?" వ్యక్తి యొక్క విశ్వాసము, అతనిని, ఆమెను మారుమనస్సు మరియు విధేయతకు నడిపించు శక్తి అవుతుంది. ఇది కేవలము మత సంబంధమైన మాటకాదు. ఒకని విశ్వాసము ద్వారా శక్తి వంతమైన నీతి హృదయాంతరంగము లలో నుండి మాట్లాడు తుంది (రోమా 10:5-10). నీతి ఈ లేఖనములో ప్రవర్తన యొక్క వర్గమునకు చెందుతుంది (యాకోబు 1:22 చూడుము). నీళ్ళ బాప్తిస్మములోనికి ప్రవేశింపక ముందు పాపిచేత పలికించు మత సంబంధమైన మాటగా పౌలు ఈ బోధను చేయలేదు. దేవుని నమ్ముట మరియు దేవునియందు విశ్వాసము కలిగియుండుట యందు ఉన్న వ్యత్యాసము హెబ్రీ 11:6లో పాక్షికముగా వివరించబడినది. క్రైస్తవులు విశ్వాసముతో దేవుడున్నాడని నమ్ముతారు మరియు మన కొర్కైన ఆయన చిత్తమునందు విశ్వాసముంచిన ప్రజలకు ఆయన ఫలము దయచేస్తాడు. దేవుడున్నాడని సాతాను నమ్ముతాడు కాని ఆయన ఫలము దయచేయువాడని వాడు విశ్వసించడు. "జీవమనగా నేమో" ఎరుగక చీకటిలో నుండు ప్రజలు, వారి బైబిలు ధ్యానము నుండి సృష్టికర్తయైన దేవుని గూర్చి ఎరుగవలసిన అవసరమున్నది. మత నాయకులని బిరుదులు పొందిన ప్రజలను వారు పూర్తిగా విశ్వసించరాదు. రాబోతున్న అబద్ధ బోధకులను గూర్చి సంఘమును సిద్ధపరచుటకు పేతురు పత్రికలు వ్రాసియున్నాడు. (2 పేతురు 2:1). "క్రైస్తవ మతప్రపంచము" అని పిలువబడు తున్నవారు ఇప్పుడు ఎక్కువగా వారి కొరకు బైబిలు చదువుట కొరకు వృత్తి రీత్యా వ్యాపారస్తులైన వారిని అనుమతించుట ద్వారా అబద్ధ బోధకులకు తమ్మును తాము లోబరచుకొనియున్నారు.

దేవుడు మానవ జాతిని ఎందుకు, ఎలా సృజించినాడు అను జ్ఞానము నూతన జన్మనందు ప్రారంభ మార్గము. దేవుని వాక్యమును వ్యక్తిగతముగా చదువుట ద్వారా దీనిని నేర్చుకొనవలెను. ఈ ధ్యానములో పాపులకు క్రైస్తవులు సహాయపడవచ్చును, అయితే ప్రతి అభ్యర్థి క్రొత్తజన్మ కొరకు "క్రీస్తును ప్రభువుగా ఏర్పాటు చేసికొనుటకు" నిర్ణయించుకొనవలెను (1 పేతురు 3:15). తరువాత పాపులు, యేసు జీవమును గూర్చి బోధించు వారి బోధకుడుగా ఆయన యందు వారి విశ్వాసమును ఉంచవలసిన అవసరమున్నది. వారి విశ్వాసమును, వారి బైబిలు ధ్యానములో వారికి సహకరించిన బోధకునిపై ఉంచరాదు (మత్తయి 23:8-12). యేసును గూర్చి యోహాను చెప్పిన ప్రత్యేకమైన తత్వము; "ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను" 1 యోహాను 1:4. తరువాత యోహాను "మానవుల జీవితమునకు వెలుగైన" యేసు నందలి ఒకని విశ్వాసమును నూతన జన్మ యొక్క ఉద్దేశమునకు సంబం ధింపజేసినాడు.

*తను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాస ముంచిన వారికి, దేవుని పిల్లలుగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టిన వారే గాని, రక్తము వలనైనను శరీరేచ్ఛలవలనైనను మానుషేచ్ఛలవలనై నను పుట్టిన వారు కారు.*
*యోహాను 1 : 12-13*

యేసు నామమునందు విశ్వాసముంచుట అనగా "నజరేయుడైన యేసును క్రీస్తుగా" అంగీకరిం చుట. ఆయన "రాబోవువాడు" క్రీస్తు అని ఆయనను గూర్చి ప్రవక్తలు యూదా చరిత్ర అంతట మాట్లడియున్నారు (1 పేతురు 1:10-12; 2 పేతురు 1:20; అపొ. కార్య. 3:24-26; 4:8-11). కాబట్టి, యోహాను సువార్తయొక్క ఉపోద్ఘాతము నందలి ప్రత్యేక తత్వమైన **"యేసు క్రీస్తునందు జీవముండెను"** అను దాని యందు మానవ విశ్వాసము ఉంచబడవలెను. యేసు జీవము కన్న గుణములో తక్కువైన జీవము పాపము (1 యోహాను 3:4). మన ఆత్మలు ఆరోగ్యకరమైన సంతోషముగల మన నూతన "మనము"లోనికి సరిగా ఎలా అభివృద్ధి చెందుతాయో దానిని గూర్చి మానవ జాతిని వెలిగించుటకు ఆయన వచ్చియున్నాడు. మనము దేవుని పిల్లలుగా ఉండుటకు సృజింపబడినాము కనుక "నూతన మనము" లోనికి క్రైస్తవులు అభివృద్ధి చెందుతారు (ఎఫెసీ. 4:22-24; మత్తయి 7:13, 14). తత్వవేత్తలు, సంవత్సరముల తరబడి క్రియా సాధకమైన "జీవనియమము" లేకుండ "జీవమనగనేమో" అని ఆలోచిస్తూ ఉన్నారు; అయితే, "ఆయన యందు జీవముఉండెను" అను నాలుగు మాటలతో మనము ఆలోచించవలసిన అవసరతను తెలుపుతూ యోహాను ముగిం పును పలికియున్నాడు. కాబట్టి, తిరిగి జన్మించవలెనని కోరుకొంటున్న వ్యక్తి యొక్క మొదటి "విశ్వాసపు విషయము," అతడు/ఆమె అభివృద్ధి చెందుటకు ఎలా సృజింప

బడినారో దానికి యేసే వివరణయైయున్నాడు. "జీవమనగానేమి?" అను ప్రశ్నకు యేసు జీవించి బోధించిన జీవమే సమాధానము. జీవము యొక్క దృగ్విషయమునకు ఆయనే వివరణ. ఆయన జీవితమునందు మనము జీవనియమములను కను గొంటాము (రోమా 8:1, 2; 1 కొరింథీ. 9:21; గలతీ. 6:2). క్రొత్త నిబంధననందు ఉన్న నియమములు ఇవే (హెబ్రీ. 10:16).

"జీవముతో కూడిన నిరీక్షణకు, తిరిగి జన్మించుటకు" సంబంధించి మరొక "విశ్వాస విషయము" వేదాంతము, యోహాను 1:12లో కనుగొనబడుతుంది. క్రైస్తవుల జీవనిరీక్షణ యొక్క ఒక కోణము "దేవుని కుమారులు"అను స్థితిని కలిగియుండుట (లూకా 6:35). మనము ఆత్మీయముగా మరణించకముందు ఒకప్పుడు మనము ఆనందించిన "దేవుని కుమారులు" అను స్థాయిని మరల పొందుటకు మనము విమోచింపబడియున్నాము (యోహాను 5:24; 2 కొరింథీ. 6:18). పరిపక్వత చెందని చిన్న పిల్లలందరూ దేవుని పిల్లలు, వారు దేవుని రాజ్యము నందలి జీవితమును అనుభవిస్తారు (మత్తయి 18:1-6; లూకా 18:16, 17; యెషయా 43:6; యెహెజ్కేలు 16:20-22). అందరి ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చినవి. మన ప్రారంభ రూపములో మనము ఆయన స్వరూపములో ఉన్నాము (ప్రసంగి 12:7; హెబ్రీ. 12:9; యాకోబు 3:9). అధునాతన సాంకేతిక భాషలో, దేవుని పిల్లలుగా ఉండుటకు మనము శక్తివంతమైన దేవుని-వైరుతో కలుపబడి నామని కంప్యూటరు హార్డ్ డ్రైవ్‌ను గూర్చి చెప్ప వచ్చును. మనము దేవునివలె మారక పోయినట్లయితే, మానవులుగా ప్రజలు వారి సామర్థ్యమును పొందలేరు. "దేవుని యెడల తన (యేసు) ద్వారా విశ్వాసులైనారు" 1 పేతురు 1:21. ప్రజలు వారి మనస్సులు, మనస్సాక్షులలో పరిపక్వత చెందిన తరువాత, సాతాను రాజ్యమునందు అందరూ తప్పి పోయిన పిల్లలయినారు (1 పేతురు 2:25; రోమా 5:12).

అపొ. కార్య. 26:18లో యేసు నుండి పౌలునకు వచ్చిన ఆజ్ఞ లూకా ద్వారా చెప్పబడినది. యేసు పౌలుతో "నేను ఈ ప్రజలవలనను అన్యజనులవలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను; **వారు చీకటిలో నుండి వెలుగులోనికిని సాతాను అధికారము నుండి దేవుని వైపునకును తిరిగి, నా యందలి విశ్వాసము చేత పాప క్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరుచుటకై నేను నిన్ను వారి యొద్దకు పంపెదనని చెప్పను."** ఇప్పుడు మనము "పరిశుద్ధపరచబడవలెనని" కోరు పాపుల యొక్క "కన్నులు తెరచుట" అను భాగమును చర్చించు దము. తిరిగి జన్మించుట యొక్క ఉద్దేశము పాపి నుండి పరిశుద్ధునిగా అభివృద్ధిచెందుట (1 కొరింథీ. 6:9-11). లోక రాజ్యమునందున్న పాపికి, తిరిగి జన్మించుట యొక్క ఫలితము "రక్షంపబడిన వారైయుండుట" అని అర్థము. (అపొ. కార్య. 2:47).

## 2. క్రైస్తవ నూతన జన్మనందలి రెండవ క్రమము (పని)

మనమిప్పుడు క్రొత్త జన్మనందు "చీకటి నుండి వెలుగువైపునకు తిరుగుట" అను క్రమమును గూర్చి చర్చించుదము (అపొ. కార్య. 26:18) "తిరుగుట" అనేది "ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు" అపొ. కార్య. 3:19 రాక ముందు పాపి మనస్సునందు చోటు చేసికొనవలెను. పాపి మనస్సులోని ఆలోచన నందలి మార్పు లేక తిరుగుట అనునది **"మారుమనస్సు"** యొక్క నిర్వచనపు భాగము. అపొ. కార్య. 17:30లో మారుమనస్సు అని తార్జుమా చేయబడిన గ్రీకు మాట meta noeo అపొ. కార్య. 2:38; 3:20; 8:22; 26:20నందు వాడిన గ్రీకు మాటకూడ అదే. meta మార్పును సూచిస్తుంది, noeo ఈ మార్పును మనస్సునకు సందిస్తుంది; కాబట్టి, మనము దీనినంతటిని కలిపి చూచినప్పుడు అది వేరొక మనస్సు కలిగియుండుట అని అర్థమిస్తుంది. దేవుని రాజ్య సువార్త ప్రకటింపబడినది (లూకా 4:43; అపొ. కార్య. 20:25). ఈ రాజ్యమును గూర్చిన సందేశము మరియు దానిలో మానవుల యొక్క పౌరసత్వము అతని, ఆమె విశ్వాసమవు తుంది. ప్రకటింపబడిన దాని యందలి విశ్వాసము పాపి మనస్సునందు మార్పును తెస్తుంది. క్రొత్తజన్మ యొక్క చివరి క్రమములో ప్రభువు దగ్గర నుండి వచ్చు విశ్రాంతి సంభవిస్తుంది. అయితే, పాపి మనస్సు చీకటి నుండి వెలుగు వైపునకు తిరుగనంత కాలము అది సంభవింపదు. మారు మనస్సునందు అది సంభవిస్తుంది.

మనము దేవుని నూతన నిబంధనను అంగీకరించుటకు నిర్ణయించుకొనియున్నాము. దయచేసి ఈ నిబంధనలోని మూడు విషయములను గమనించండి. హెబ్రీ. 8:10-12 చూడండి. యేసు సిలువ మరణముననుభవించుట వలన మనము చేయవలసినది కొంతుంది, దేవుడు చేయునది కొంతుంది. యేసు జీవించి బోధించిన జీవనియమములు మన హృదయములు, మనస్సులపై ముద్రింపబడునట్లు వాటిని మనము తెరచియుంచుతాము (యోహాను 1:3, 4). మనము నిత్య దేవుని ప్రజలుగా ఉండుటకుకోరుకొనునట్లు మన మారుమనస్సునందు నిర్ణయించుకొంటాము. కాబట్టి ఆయన మనలను తన ప్రజలుగా అంగీకరిస్తాడు. మనము నిరంతరము మన మన స్సులు, హృదయములపై దేవుని జీవనియమములు వ్రాయబడునట్లు అనుమతించుచుండగా "ప్రభువును ఎరిగిన" వారమవుతాము. వాస్తవానికి, మనము పరిశుద్ధ పరచ బడుటలో "మహిమ నుండి అధిక మహిమకు" కదలుచుండగా యేసుక్రీస్తు స్వరూప ములోనికి మార్చబడతాము (2 కొరింథీ. 3:18; 2 థెస్స. 2:13). ఆయన జీవము మన జీవితములకు వెలుగైయుండుటవలన అది సంభవిస్తుంది (రోమా 8:29). ఆయన జీవము మన ఆత్మల కొరకైన జీవనియమమును గూర్చి మనలను వెలిగిస్తుంది. మన ఆత్మలు అభివృద్ధిచెంది ఫలవంతముగా ఉండుటకు ఎలా రూపింపబడినవో అవి వివరిస్తాయి. చివరిగా దేవుడు తన మనస్సులో నుండి మన గత పాపములను

తుడిచి వేస్తాడు; ఎందుకంటే, ఆయన ఆ పని చేయగలడని మనము విశ్వాసము కలిగియున్నాము. యేసు రక్తమువలన దోషారోపణనుండి మన మనస్సాక్షి శుద్ధపరచబడుతుంది (హెబ్రీ. 9:14, 15).

బాప్తిస్మము ఇచ్చు యోహాను యేసుకు ముందు పోవువాడు. అతడు "పాప క్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మము ప్రకటించుచువచ్చెను" మార్కు 1:4. అతని సందేశము ఇశ్రాయేలీయుల కొరకైనది. వారు లేవీయ యాజకత్వమునకు సంబంధించినవారు. ఈ పద్ధతి ద్వారా దేవుని నిబంధననందలి విశ్వాసము ప్రజలకు పాపక్షమాపణను ఇచ్చినది. "ఆ యాజకుల వలన సంపూర్ణసిద్ధి కలిగిన యెడల (లేవీయ యాజకత్వ ఆధారముతో ప్రజలకు ధర్మశాస్త్రమియ్యబడినది) అహరోను క్రమములో చేరినవాడని చెప్పబడక మెల్కీసెదెకు క్రమము చొప్పున వేరొక యాజకుడు రావలసిన అవసరమేమి?" హెబ్రీ 7:11. ఇది జీవనియమము కలిగిన ధర్మశాస్త్రము కాదు; తత్ఫలితముగా, ఇది దేవుని కుమారుల అభివృద్ధికి నిరుపయోగమైనది గనుక అది మార్చబడవలసిన అవసరం ఉన్నది. (హెబ్రీ 7:12, 18). పాతనిబంధన క్రింద మార్పు చెందిన పాపియొక్క మనస్సాక్షి నుండి పశువుల బలి దోషారోపణను తీసివేయలేక పోయినది (హెబ్రీ 8:7; 10:1-3). అది "రాబోవు మంచి సంగతుల చాయయేగాని వాటి నిజస్వరూపము కాదు" అయినప్పటికి, యోహాను పాపులు మారుమనస్సు పొందాలని, క్రీస్తు రాజ్యము పొందుటకు వారు సిద్ధపడవలెనని మరియు దేవుని నూతన నిబంధనను అంగీకరించవలెనని ప్రజలకు పిలుపు నిచ్చాడు. బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటన నుండి మారుమనస్సు యొక్క వివరములు మనము స్పష్టముగా అర్థము చేసికొనవచ్చును.

> *మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతి మంతుల జ్ఞానమునకనుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలీయా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్ళును.* లూకా 1:17
>
> *అతడు తన చేత బాప్తిస్మము పొందవచ్చిన జనసమూహములను చూచి సర్ప సంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధి చెప్పిన వాడెవడు? మారు మనస్సునకు తగిన ఫలములు ఫలించుడి.* లూకా 3:7, 8

యూదుల కొరకైన మారుమనస్సు యొక్క యోహాను నిర్వచనము మన కొరకు దాని అర్థమును మార్చుకొనదు. వారి మారుమనస్సు యొక్క ఫలితము ఇది: తండ్రుల హృదయములు వారి పిల్లల సంక్షేమమును కలిగి ఉన్నవి మరియు వారి నైతిక ప్రవర్తన వారు దేవుని జ్ఞానమునకు లోబరచుకొన్నవారని చూపిస్తుంది. ఈ విధముగా వారు క్రీస్తు రాజ్యము కొరకు తమ్మును తాము సిద్ధపరచుకొనియుండవచ్చును. దేవుని గూర్చి, క్రీస్తు రాజ్యమును గూర్చి మనము నేర్చుకొనిన దానిని బట్టి మారుమనస్సు హృదయములో సంభవిస్తుంది. రాజ్యమును గూర్చి ఏమి బోధింపబడక పోయినట్లయితే, మారుమనస్సు ఉండదు, రాజ్యపు జీవము వైపునకు తిరుగుట ఉండదు. మారు మనస్సు అనేది వ్యక్తిగత విషయము. పాపులు వారు ఎన్నుకొన్నది చెడు అని నమ్మినప్పుడు మార్పు చెందవలసిన అవసరం ఉన్నది. మంచి చెడులను గూర్చి వారికి బోధింపబడిన దానిని బట్టి వారి మనస్సులను మార్చుకొనవలసిన అవసరం ఉన్నది. క్రైస్తవులముగా దేవుని వాక్యము ప్రకారము మనము నమ్మేది మంచో, చెడో మన జాబితాను ఎప్పటికప్పుడు సవరించుకొనవలెను. బాప్తిస్మమునకు ముందు మనము మారుమనస్సు పొందామని క్రైస్తవులకు ఎలా తెలుసు? మన ఫలముల ద్వారా తెలిసికొనవచ్చునని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పినాడు. ఒక పాపి బాప్తిస్మము పొందక ముందు మనస్సులో, హృదయములో మార్పు లేనట్లయితే; బాప్తిస్మములో జరిగేది ఏమిటంటే, " కేవలం వారి శరీరముల మకిలి తీసివేయబడుతుంది" 1 పేతురు 3:21.

**3. క్రైస్తవ నూతన జన్మనందలి చివరి క్రమము (పని).**

ఇప్పుడు మనము క్రైస్తవ నూతన జన్మనందలి చివరి అంకమును పరీక్షించుదము. ఇక్కడే పాపులు చివరిగా "సాతాను అధికారము" నుండి స్వతంత్రులౌతారు కాని అతని క్రియలనుండి కాదు. విశ్వాసముగల మారుమనస్సు పొందిన పాపులు అతని, ఆమె బాప్తిస్మమునందు "మరణము నుండి జీవము లోనికి దాటియున్నారు" యోహాను 5:24.

"-ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు" యోహాను 3:3 అని నీకొదేముతో చెప్పబడినది. ఆ తరువాత ఆయన "-ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశం పలేడని నీతో నిశ్చయముగా చెప్పు చున్నాను. శరీరమూలముగా జన్మించినది. శరీర మును ఆత్మమూలముగా జన్మించినది, ఆత్మ యునైయున్నది" యోహాను 3:5, 6. నీకొదేమునకు తరువాత చెప్పిన దానిని యేసు అంతకు ముందే స్పష్టపరచినాడు. (యోహాను 1:12, 13 చూడుము). వారి బాప్తిస్మము సమయములో దేవుని మరియు క్రీస్తు రాజ్యమునకు మార్పు చెందుట కొరకు నూతన జన్మ కార్యక్రమము అంతా ప్రజల మనస్సులు, హృదయములలో జరుగువలెను. ఎందుకో పేతురు వివరిం చినాడు: " మీరు గొఱ్ఱెలవలె దారితప్పి పోతిరిగాని ఇప్పుడు మీ ఆత్మలకాపరియు, అధ్యక్షుడునైన ఆయన వైపునకు మళ్ళియున్నారు" 1 పేతురు 2:25. బాప్తిస్మపు నీళ్ళ నుండి ఒక వ్యక్తి లేపబడి అతడు, ఆమె రక్షింపబడినప్పుడు "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారము నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది" కొలొస్స. 1:13-14.

తప్పిపోయిన పాపుల యొక్క చివరి క్రమము కొరకైన బలి " జగత్తు పునాది వేయబడక మునుపే దేవుని చేత ఏర్పరచబడినది" 1 పేతురు 1:20 "నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత" అని పేతురు వారికి గుర్తు చేస్తున్నాడు. బాప్తిస్మమునందు వారి గత పాపములకు, దేవుని పాప క్షమాపణ కొరకు క్రీస్తు తన రక్తమును చిందించినాడు. పాపి నీళ్ళలో బాప్తిస్మము పొందుచుండగా యేసు రక్తమునందలి విశ్వాసము పాపాపరాధమును కూడ తీసివేయ గలదు (1 పేతురు 3:21, 22). బాప్తిస్మమునకు ముందు క్రొత్తజన్మ సరైన క్రమమును కలిగి యుండుట వలన; "శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడిన వారు" 1 పేతురు 1:23 అని పేతురు జతచేసినాడు.

రోమా 6:3 లో బాప్తిస్మమునకు సంబంధించి అపొస్తలుడైన పౌలు "క్రొత్త పరి పాలన" వేదాంతమును జతచేసినాడు. "యూదుల రాజువు నీవేనా?" అని పిలాతు యేసును అడిగినప్పుడు ఆయన "రెండు పరిపాలనల" వాస్తవమును గూర్చి మాట్లాడినాడు (యోహాను 18:33). "యేసు- నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు; నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదు లకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురుగాని **నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదనెను"** యోహాను 18:36. రోమాలోని పరిశుద్ధులను పౌలు, "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" రోమా 6:3 అని అడిగినాడు. యేసు రాజ్యపు పిల్లలు "క్రీస్తునందు" నివసిస్తారు. ఇది వేరు స్థలము; పరలోకసంబంధులకు పరసంబంధమైన స్థలము (ఎఫెసీ. 2:7; హెబ్రీ 9:23). ప్రపంచము అను ఇతర పరిపాలననందు తన వ్యాపారము నిర్వహించుటకు సాతానుకు కొద్దికాలము స్వేచ్ఛ ఇవ్వబడినది (1 పేతురు 5:8; ప్రకటన 20:7-10).

"క్రీస్తుయేసులోనికి" మార్గము నీటి బాప్తిస్మము వలనైనది. నీటియందుండగా మారుమనస్సు పొందిన పాపులు క్రీస్తుతో మరణిస్తారు, క్రీస్తుతో పాతిపెట్టబడతారు మరియు మరెప్పటికి మరణించ కుండునట్లు "క్రీస్తునందు" తిరిగి లేపబడతారు. దయచేసి రోమా 6:5-11 జాగ్రత్తగా చదవండి. ప్రజలను సాతాను రాజ్యములో నుండి దేవుని రాజ్యములోనికి మార్చు క్రమమునకు; దేవుడు అతనిని, ఆమెను ఎందుకు సృజించినాడు, జీవమనగా ఏమిటి అను వాటిని గూర్చి చీకటినందున్న వ్యక్తికి పునర్జన్మ అవసరమైయున్నది. వారు దేవునిచేత పుట్టినవారై-తిరిగి జన్మించవలెను. . పౌలు 1 కొరింథీ. 12:12, 13లో "బాప్తిస్మము" అను మాట ఉపయోగించుటలో క్రీస్తు శరీరము నందు ముంచబడుట అను అర్థములో వాడవలెనని అనుకొని యుండవచ్చును. 1 కొరింథీ 10:2 మరియు రోమా 6:3లో మొదట వాడిన "బాప్తిస్మము"ను ఈ విధానములోనే వాడియున్నాడు. క్రైస్తవులు "క్రీస్తునందు" ముంచబడియున్నారు.

పిలువబడినవారు (సంఘము)గా క్రైస్తవులు గుర్తింపబడియున్నారు. క్రీస్తు శరీరములో సభ్యుల వుటకు సాతాను రాజ్యమునుండి పిలువబడిన ఒక గుంపు ప్రజలు సంఘము (ఎఫెసీ. 1:22, 23). మన పౌరసత్వము క్రీస్తురాజ్యములో ఉన్నప్పటికి, సంఘము దేవునిరాజ్యము కాదు (ఫిలిప్పీ. 3:20, 21; కొలొస్స. 1:13, 14). దేవునిరాజ్య పరిధిలోనే తన తండ్రిద్వారా యేసుక్రీస్తునకు ఒక రాజ్యము ఇవ్వబడినది (1 కొరింథీ. 8:6; 15:24-28; 1 తిమోతి 2:3-6; 6:13-16; హెబ్రీ. 1:8, 9, 13).

"ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును. ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము" 1 యోహాను 3:4. "కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగా నున్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసము ద్వారా దేవుని శక్తి చేత కాపాడబడు మీ కొరకు ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది" 1 పేతురు 1:5. ఒకవ్యక్తి తిరిగి జన్మించిన సందర్భములో రక్షణను గూర్చి ఇది మాట్లాడుతుంది. మనము "రక్షణలో ఎదుగుతాము." (1 పేతురు 1:8, 9; 2:2; 5:10 చూడండి). ఇది క్రైస్తవుల యొక్క "భద్రత, స్థిరమనస్సు కలిగిన స్థితి" (2 పేతురు 3:17). మనము మన విశ్వాసమును వదులుకొని, పాపముల ద్వారా జయింప బడినట్లయితే, అనగా ఆత్మీయముగా మరణించినట్లయితే, మనము మన భద్రతను కోల్పోతాము (2 పేతురు 2:20-22).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. 1 పేతురు 1:3నందలి పేతురు ప్రకటన యొక్క లోతును గ్రహించక ముందు క్రైస్తవ నూతన జన్మ యొక్క క్రమమును సరిగా అర్థము చేసికొనవలసిన అవసరమేమి? పేతురు పత్రికలు చదువుట ద్వారా నూతనజన్మ యొక్క మన అవగాహనకు మనము జతచేయగల ఉద్దేశము లేమి?
2. క్రైస్తవ నూతన జన్మ యొక్క ఆత్మీయ అర్థమును చిత్రించుటకు ఈ పాఠములో చెప్పబడిన మాటల అర్థమును తెలుపు విషయమును ఒక వాక్యములోవ్రాయుము. జన్మకు జత చేయబడిన "తిరిగి" అను మాట యొక్క గుర్తింపు ఏమిటి? పైనుండి దేవుడు ఎవరిని కంటాడు?
3. క్రొత్త జన్మ యొక్క ప్రాథమిక ఉద్దేశములను గూర్చి యేసు నీకొదేమునకు బోధించి నప్పటికిని; నీకొదేము తిరిగి జన్మించుట, ఎందుకు అసాధ్యమైనది?
4. విశ్వాస విషయములో దేవుని రాజ్యముతో క్రైస్తవ సంబంధమును పాపికి ఎందుకు బోధించాలి? సాతాను రాజ్యమును గూర్చి పాపి ఎందుకు అర్థము చేసికొనవలెను?

5. యేసును నమ్ముట మరియు యేసునందు విశ్వాసముంచుట మధ్య వ్యత్యాస మేమి?

6. కొనసాగుతున్న వరుస క్రమములుగా నూతన జన్మను గూర్చి ఆలోచించుట ఎందుకు సహాయకరముగా ఉంటుంది? మొదటి క్రమము ఏమిటి? అపొ. కార్య. 8:26-40 నందు ఫిలిప్పు బాధ్యత యొక్క దృక్పథం నుండి ఈ విషయమును వివరించుము. ఇతియోపియ నపుంసకుని దృక్పథము నుండి వివరింపుము.

7. పాపియందు విశ్వాసము, ఒక శక్తి ఎలా అవుతుందో వివరించుము. యేసునందు అతను, ఆమె విశ్వాసము కలిగియుండక ముందు యేసును గూర్చి ఒక పాపి అర్థము చేసికొనవలసిన వాస్తవాలేమిటి?

8. బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకారము పాపి మారుమనస్సు యొక్క రుజువు ఏమిటి?

9. అతను, ఆమె మారుమనస్సు పొందుటకు ముందు పాపి దేవుని నూతన నిబంధనను పూర్తిగా అర్థము చేసుకొనుట మరియు దానియందు విశ్వాస ముంచుట న్యాయబద్దమను ముగింపునకు ఎందుకు రావలెను?

10. పాపి బాప్తిస్మము పొందుటకు నీళ్ళలోనికి వెళ్ళక ముందు అపొ. కార్య. 26:18 నందలి అపొస్తలుడైన పౌలు ఆజ్ఞ ఎందుకు బోధింపబడవలెను? కొలొస్స 1:13,14 మరియు యోహాను 5:24 నందలి కదలికను అర్థము చేసికొనుటకు పౌలు ఆజ్ఞను అర్థము చేసుకొనుట మనకెలా సహాయపడుతుంది? రెండు రాజ్యములను గూర్చిన అవగాహన కూడ పాపికి ప్రాముఖ్యమై ఉన్నది.

11. రోమా 6:3లోని వివిధ కదలికలలో "బాప్తిస్మము" అను మాట యొక్క పౌలు ఉపయోగము క్రీస్తుయేసు ద్వారా కృప చేత మానవ జాతికి దేవుడు అందించిన రెండు రాజ్యముల వాస్తవమునకు అది ఎలా సంబంధించి ఉంటుంది?

12. బాప్తిస్మమునందు యేసుతో మరణించి, జీవించుటకు తిరిగి లేపబడిన పాపులు తిరిగి జన్మించి నారు. బాప్తిస్మము నందు మారుమనస్సు పొందిన విశ్వాసియైన పాపి కొరకు యేసు రక్తము ఏమి చేస్తుంది? 1 యోహాను 1:7 ప్రకారము తిరిగి జన్మించిన తరువాత క్రైస్తవుల కొరకు యేసురక్తము ఏమి చేస్తుంది? "క్రీస్తునందు" క్రైస్తవులతో సహవసించుటకు ఇప్పుడు ఎవరు వస్తారు? యేసు మన పాపపరిహారార్థ బలి కాక ముందు ఆయన అబ్రాహాము, దావీదులాంటి ప్రజలతో ఎందుకు సహవసించలేదు?